RNI-TELTEL/2017/72695

23 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :230

వెల:3 రూ/-


www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## వెళ్లిరావమ్మ గౌరమ్మా..
## మళ్లీ రావమ్మ..

### పూల పండుగతో పులకించిన ఊరూవాడ



హైదరాబాద్(శుభ తెలంగాణ): తొమ్మిదిరోజుల పాటు సాగిన బతుకమ్మ ఉత్సవాలు చివరిరోజు సద్దుల బతుకమ్మ వేడుకతో ముగిశాయి. బతుకమ్మ ఉత్సవాలకు నిలువెత్తు ప్రతీక అయిన ఓరుగల్లులో కోలాటాలు, నృత్యాలతో వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఒక్కొక్క పువ్వేసి.. చందమామా.. అంటూ బతుకమ్మ పాటలతో ఆడపడుచులు ఆడిపాడారు. అందంగా అలంకరించిన బతుకమ్మను పూజించిన మహిళలు.. చెరువుల్లో, కాలువల్లో వాటిని వదిలిపెట్టారు. వెళ్లిరా బతుకమ్మ..మళ్లీ రావమ్మా అంటూ బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు.. రంగురంగుల పూలతో పేర్చిన సద్దుల బతుకమ్మలతో సంబరాలు అంబరాన్ని తాకాయి. ఆడపడుచులంతా ఓ చోట చేరి బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. ఈ బతుకమ్మ ముగింపు వేడుకల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి గౌరమ్మకు ఘనంగా పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు.

వివరాలు 2లో..



## సెలవు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు విజయ దశమి(దసరా) శుభాకాంక్షలు. నేడు(సోమవారం) దసరా పండుగ సందర్భంగా శుభ తెలంగాణ కార్యాలయానికి సెలవు కావున పత్రిక పునర్దర్శనం 25.10.2023

# మేడిగడ్డ బ్యారేజ్ ప్రమాదానికి
# కేసీఆర్ కుటుంబమే కారణం

- కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్న మేడిగడ్డ ప్రాజెక్టు
- మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద కుంగిపోయిన పిల్లర్
- కాళేశ్వరం అవినీతిలో మొదటి దోషి కేసీఆర్ కుటుంబమేనన్న రేవంత్
- సీవీసీతో దర్యాప్తు చేయించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని వెల్లడి



హైదరాబాద్(శుభ తెలంగాణ): మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్ కుంగిపోయిన ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగమైన లక్ష్మీ బ్యారేజ్ వద్ద పిల్లర్ కుంగిపోవడానికి కారణం కేసీఆర్ కుటుంబమేనని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిలో మొదటి దోషి కేసీఆర్ కుటుంబం అని విమర్శించారు. నాణ్యతా లోపంతోనే మేడిగడ్డ ప్రమాదం చోటు చేసుకుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.1 లక్ష కోట్లను కేసీఆర్, కాంట్రాక్టర్లు దోచుకున్నారని రేవంత్ మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడంపై సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ తో దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వెల్లడించారు. మేడిగడ్డ ఘటనపై కేంద్ర హోంమంత్రి, గవర్నర్, ఈసీ విచారణకు ఆదేశించాలని కోరారు. మేడిగడ్డకు వెళ్లేందుకు ఈసీకి లేఖ రాస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కేటీఆర్, హరీశ్ రావు కూడా తమతో కలిసి మేడిగడ్డకు రావాలని డిమాండ్ చేశారు.

## ఏడాది తరువాత బీజేపీ కార్యాలయానికి రాజాసింగ్



హైదరాబాద్(శుభ తెలంగాణ): దాదాపు ఏడాది తరువాత బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అడుగుపెట్టారు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్. సస్పెషన్ ఎత్తేసి, సీటు కేటాయించడంతో రాజాసింగ్ భారీ ర్యాలీగా పార్టీ కార్యాలయానికి వచ్చారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. రాముడికి 14 ఏళ్ల వనవాసం ఉంటే.. తనకు 14 నెలలు వనవాసం వేశారని ఈ సందర్భంగా రాజాసింగ్ నవ్వుతూ చెప్పారు. చాలా రోజుల తరువాత పార్టీ కార్యలయానికి రావడం సంతోషంగా ఉందన్న రాజాసింగ్... వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.
కాగా ఓ మతాన్ని కించపరిచే విధంగా రాజాసింగ్ కామెంట్స్ చేశారన్న ఆరోపణలతో

వివరాలు 2లో..

## మోదీ ఇంకెప్పటికీ ప్రధాని కాకూడదు... అదే నా లక్ష్యం

- రాజస్థాన్ లో అసెంబ్లీ ఎన్నికలు
- రాజస్థాన్ ఎన్నికల బరిలో దిగుతున్న ఎంఐఎం
- కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు

వివరాలు 2లో..



# గజ్వేల్ లో సీఎం కేసీఆర్ పై ఈటల పోటీ...

### నవంబరు 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
### 52 మందితో తొలి జాబితా ప్రకటించిన బీజేపీ
### హుజూరాబాద్ తో పాటు గజ్వేల్ లోనూ ఈటల పోటీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ 52 మందితో తొలి జాబితా ప్రకటించింది. ఆశ్చర్యకరంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు రెండు చోట్ల పోటీ చేసే అవకాశాన్ని బీజేపీ అధిష్ఠానం కల్పించింది. సొంత నియోజకవర్గం హుజూరాబాద్ తో పాటు గజ్వేల్ లోనూ ఈటల పోటీ చేస్తున్నారు. గజ్వేల్ సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గం అని తెలిసిందే. కేసీఆర్ సొంత నియోజవకర్గంలో ఈటలను బరిలో దింపడం ద్వారా బీజేపీ అత్యంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని చెప్పాలి. సీఎం కేసీఆర్ పై పోటీకి సిద్ధమని ఈటల కొంతకాలంగా సవాళ్లు విసురుతున్నారు. కేసీఆర్ పై పోటీ అంటే ఈటల సత్తాకు పరీక్ష మాత్రమే కాదు, బీజేపీకి కూడా ప్రతిష్ఠాత్మకమైన అంశం. మరో విషయం ఏమిటంటే... కేసీఆర్ పై పోటీ చేసేందుకు ఈటల తప్ప మరో

వివరాలు 2లో..

## నేపాల్‌ను భయపెట్టిన భూకంపం..
## భయంతో పరుగులు తీసిన జనం


- ఉదయం 7.39 గంటలకు భూకంపం
- ఇళ్ల నుంచి బయటకు వచ్చి పరుగులు తీసిన జనం
- ఆస్తి, ప్రాణ నష్టంపై అందని నివేదికలు

వివరాలు 2లో..



# ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

ఉప్పల్, అక్టోబర్ 22,(శుభ తెలంగాణ) ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.చెడుపై.. మంచి, దుష్ట శక్తులపై.. దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని,అందరికీ ఆ భగవంతుడి దీవెనలు, ఆశీస్సులు ఉండాలి' అని ఆయన ఆకాంక్షించారు.


# నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదో రోజు.. విజయాలను చేకూర్చే 'మహా నవమి'

నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదవ రోజుకి మహా నవమి అని పేరు. నవరాత్రులు ముగిసే ముందు, విజయ దశమి నాడు ఈ ఆరాధనకు చివరి రోజు. నవరాత్రి 9 రోజులలో, దుర్గామాత తొమ్మిది రూపాలతో దర్శనమిస్తుంది. శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంధరఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయనీ, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిదాత్రిని పవిత్ర గ్రంథాలలో తెలిపిన దైవిక నియమాల ప్రకారం దేవతామూర్తులను పూజించాలి. ఈ సంవత్సరం, నవమి అక్టోబర్ 23న వచ్చింది. దృక్ పంచాంగం ప్రకారం, నవమి తిథి అక్టోబర్ 22న రాత్రి 7:58 గంటలకు ప్రారంభమై అక్టోబర్ 23, 2023న సాయంత్రం 5:44 గంటలకు ముగుస్తుంది. ఈ సందర్భంగా ప్రియమైన వారికి, సన్నిహితులకు తెలియజేయాల్సిన మహా నవమి శుభాకాంక్షలు, కోట్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం.

మీరు పీల్చే గాలి నవ్వు, ప్రేమతో నిండి ఉండాలి. ఈ మహా నవమి మీకు సంతోషాన్ని, శ్రేయస్సును అందించాలి. అందరికీ దుర్గా నవమి శుభాకాంక్షలు!

జీవితంలో హెచ్చు తగ్గులు ఉంటాయి, కొన్ని రోజులు అత్యంత కష్టంగా ఉంటాయి. ఈ సమయంలో దుర్గ మాత మీకు బలాన్ని, ధైర్యాన్ని ఇస్తుంది. మహా నవమి శుభాకాంక్షలు!

జీవితంలో మీకు శక్తిని, బలాన్ని ఇవ్వడానికి దుర్గా దేవి ఎల్లప్పుడూ ఉంటుంది. మీరు అన్ని సవాళ్లను అధిగమించాలని ఆశిస్తున్నాము. మీకు మహానవమి శుభాకాంక్షలు.



దుర్గా.. విశ్వ మాత, శక్తి స్వరూపిణి. దుర్గా నవమి ఈ పవిత్ర సందర్భంలో ఆశీర్వాదం కోసం ఆమెకు నమస్కరించి.. పవిత్రమైన మహా నవమిని జరుపుకోండి.

ఈ పవిత్రమైన మహా నవమి రోజున, మీకు, మీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఈ రోజు, రాబోయే అన్ని సమయాలలో ఆనందం, అభివృద్ధి, ప్రయత్నాలు విజయం చేకూరాలని ఆశిస్తున్నాం.

## కుంగిపోయిన బ్యారేజీని చూసేందుకు రాహుల్ గాంధీ రావాల్నా : శ్రీధర్ బాబు

**హైదరాబాద్ :** మేడిగడ్డ బ్యారేజ్ ను పరిశీలించేందుకు వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబును పోలీసులు అడ్డుకున్నారు. తమను ఎందుకు అనుమతించరో చెప్పాలని ఆయన పోలీసులను ప్రశ్నించారు . తక్కువ సమయంలో నాణ్యత లేకుండా నిర్మాణం చేపట్టి గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కుంగిపోయిన బ్యారేజ్ పై ఇప్పుడు ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును నీళ్లలో పోశారన్న శ్రీధర్ బాబు... దీనిని చూడటానికి తమ జాతీయ నేత రాహుల్ గాంధీ రావాలా అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం లోపభూయిష్టమని దీనికి ప్రభుత్వం, సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ అధికారులు చేసిన తప్పిదం, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సీఎం బాధ్యత వహించాలి, రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీ పిల్లర్లు శనివారం సాయంత్రం కుంగిపోయాయి. 6వ బ్లాక్‌లో 15 నుంచి 20 మధ్య ఉన్న పిల్లర్లలో కొన్ని కుంగినట్లు తెలుస్తోంది. దీంతో ప్రాజెక్టు బ్రిడ్జి షేప్ మారినట్టు కనిపిస్తోంది. మెయింటెనెన్స్ వర్క్ చేస్తున్న సిబ్బంది.. గేట్ల నుంచి శబ్దాలు రావడంతో అలర్ట్ అయ్యారు. పిల్లర్లు కుంగినట్టు గుర్తించి వెంటనే మహారాష్ట్ర, తెలంగాణ మధ్య రాకపోకలు బంద్ చేశారు. దీంతో రెండువైపులా పెద్దసంఖ్యలో వాహనాలు బారులుతీరాయి.

## ముగింపు దశకు చేరుకున్న వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మాణ పనులు



**హైదరాబాద్ :** ప్రపంచంలోనే అతి పెద్ద వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సిద్ధమవుతోంది. శంషాబాద్ సమీపంలో సుమారు 50 నుంచి 60 ఎకరాల విస్తీర్ణంలో ఈ వరల్డ్ ట్రేడ్ సెంటర్ (డబ్ల్యూటీసీ) నిర్మాణం పనులు చకచకా సాగుతున్నాయి. ప్రస్తుతం దీని మొదటి దశ పనులు ఈ ఏడాది చివరి నాటికి పూర్తి కానుండగా.. ఇది 2025లో ప్రారంభం కానుంది. 3.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమవుతోన్న ఈ ఐకానిక్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి సంబంధించి వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ (%ఔజూా%) తమ అధికారిక తేదీలను త్వరలోనే వెల్లడించనుంది. హైదరాబాద్‌లో 50 నుంచి 60 ఎకరాల్లో నిర్మించబోయే ఈ అతి పెద్ద నిర్మాణంలో బహుళ టవర్లు ఉండనున్నాయి. ఒక్కో టవర్‌లో 12 అంతస్తులను నిర్మించనున్నారు. ఈ విశాలమైన నిర్మాణంలో రెండు ఎత్తైన కార్యాలయ భవనాలు, ఒక హోటల్ టవర్ ఉండనున్నాయి. మేము 'వాక్ టు వర్క్' అని పిలిచే ఈ వినూత్న భావన.. సౌలభ్యాన్ని పునర్నిర్వచిస్తుందని వరల్డ్ ట్రేడ్ సెంటర్ అసోసియేట్ డైరెక్టర్ విఘ్నేష్ నొక్కి చెప్పారు. వాణిజ్య సేవలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయన్నారు.

# చంద్రబాబు నిర్ణయం ప్రకారమే పొత్తులు

**హైదరాబాద్ :** జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నిర్ణయం ప్రకారమే పొత్తులు ఉంటాయని క్లారిటీ ఇచ్చారు టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్. ఇవాళ ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభ్యర్థులకు చెప్పాము వాళ్ళు నియోజక వర్గాల్లో పని చేసుకుంటున్నారని తెలిపారు. ఎల్లుండి చంద్రబాబు ని కలుస్తాము.. తరువాత అభ్యర్థులని ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంతో ప్రజలోకి వెళ్ళామన్నారు కాసాని.



119 నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని, అన్ని నియోజక వర్గాల్లో టీడీపీ బలపడుతుందన్నారు కాసాని జ్ఞానేశ్వర్. ప్రచారంలో బాలకృష్ణతో అగ్రనాయకులు పాల్గొంటారని, చంద్రబాబు జైల్లో అభివృద్ధి గురుంచే మాట్లాడుతున్నారన్నారు కాసాని జ్ఞానేశ్వర్. నేను ఆయనతో మాట్లాడితే పేదవాళ్ళని సంపన్నుల చేయాలనే ఆలోచనలో నే ఉన్నారు చంద్రబాబు అని, మేము ఒంటరిగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నామన్నారు. చంద్రబాబు అరెస్ట్ తరువాత ప్రజల్లో చాలా మార్పు వచ్చింది .. టీడీపీ కి ఓటు వేయడానికి సిద్దంగా ఉన్నారన్నారు. అంతేకాకుండా.. 'ఎవరు ఎం చెప్పిన ప్రజలు సైకిల్ గుర్తుకే ఓటు వేస్తారు.. నిశబ్ద విప్లవం రాబోతుంది.. ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాదు.. మంచి జరగాలని ప్రజలు కోరుకుంటున్నపుడే మార్పు వస్తుంది.. రావుల చంద్రశేఖర్ పార్టీ మారనని పార్టీ మారారు.. కక్షపూరితంగా చంద్రబాబుని అరెస్ట్ చేసి జైల్ లో పెట్టారు. చంద్రబాబు జైల్లోకి వెళ్లి , బయటకి వచ్చే ఫోటోల కోసమే అరెస్ట్ చేసారు.. జగన్ జైల్ కి వెళ్లారు.. అందుకే చంద్రబాబుని కూడా జైల్లో పెట్టాలని పెట్టారు.' అని కాసాని అన్నారు.

# పోలీసులు వేధిస్తున్నారని పురుగుల మందు తాగిన గోల్డ్ స్మిత్

**హైదరాబాద్ :** పోలీసుల వేధింపులు తాళలేక ఓ గోల్డ్ స్మిత్ వ్యాపారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని రాం బజార్ లోని శ్రీపాద ప్రసాద్ అనే గోల్డ్ స్మిత్ వ్యాపారి పోలీసుల తన వేధిస్తున్నారని ఆరోపిస్తూ యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నాని పాల్పడ్డారు. దీంతో స్థానికులు బాధితుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నిజామాబాద్ సిసిఎస్ పోలీసులు గోల్డ్ రికవరీ పేరుతో జువెలరీ షాప్ కు వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితుడి ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వృద్ధురాలు దగ్గర ఐదు తులాల బంగారం కొనుగోలు చేస్తే.. అవి దొంగిలించిన బంగారం అని, మీరు 15 తులాల గోల్డ్ కట్టాలని టార్చర్ పెడుతున్నారని తెలిపారు. మాకు పనులు లేక కులవృత్తి జువెల్లరీ షాప్ నడుపుకుంటున్నామని చెప్పారు. గతంలో కూడా పోలీసులు ఇలానే వేధించారని బాధితులు మండిపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## వెళ్లిరావమ్మ గౌరమ్మా..మళ్లీ రావమ్మ.. పూల పండుగతో పులకించిన ఊరూవాడ

- మొదటి పేజీ తరువాయి
తొమ్మిదిరోజుల పాటు సాగిన బతుకమ్మ ఉత్సవాలు చివరిరోజు సద్దుల బతుకమ్మ వేడుకతో ముగిశాయి. బతుకమ్మ ఉత్సవాలకు నిలువెత్తు ప్రతీక అయిన ఓరుగల్లులో కోలాటాలు, నృత్యాలతో వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమకొండలోని పద్మాక్షి గుట్టల ప్రాంతం, వరంగల్‌లోని రంగలీల మైదానానికి వేలమంది మహిళలొచ్చి బతుకమ్మ ఆడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఒక్కొక్క పువ్వేసి.. చందమామా.. అంటూ బతుకమ్మ పాటలతో ఆడపడుచులు ఆడిపాడారు. అందంగా అలంకరించిన బతుకమ్మను పూజించిన మహిళలు.. చెరువుల్లో, కాలువల్లో వాటిని వదిలిపెట్టారు. వెళ్లిరా బతుకమ్మ..మళ్లీ రావమ్మా అంటూ బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు.. రంగురంగుల పూలతో పేర్చిన సద్దుల బతుకమ్మలతో సంబరాలు అంబరాన్ని తాకాయి. ఆడపడుచులంతా ఓ చోట చేరి బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. ఈ బతుకమ్మ ముగింపు వేడుకల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి గౌరమ్మకు ఘనంగా పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు.


## గజ్వేల్ లో సీఎం కేసీఆర్ పై ఈటల పోటీ...

- మొదటి పేజీ తరువాయి
అభ్యర్థి తెలంగాణ బీజేపీలో లేరా అనే అంశం కూడా ఇప్పుడు చర్చకు వస్తోంది. సీఎం కేసీఆర్ గజ్వేల్ తో పాటు కామారెడ్డిలో కూడా పోటీ చేస్తుండగా... కామారెడ్డిలో ఆయనపై బీజేపీ కె.వెంకటరమణారెడ్డిని బరిలో దింపుతోంది. మొత్తమ్మీద కేసీఆర్ పోటీ చేసే రెండు నియోజకవర్గాల్లో పోటీ అత్యంత ఆసక్తికరంగా మారింది.

## ఏడాది తరువాత బీజేపీ కార్యాలయానికి రాజాసింగ్

- మొదటి పేజీ తరువాయి
గతేడాది రాజాసింగ్ ను బీజేపీ అధిష్టానం సస్పెండ్ చేసింది. త్వరలో ఎన్నికలు జరగనున్న క్రమంలో ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ బీజేపీ ఇవాళ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ఇవాళ ప్రకటించిన అభ్యర్థుల తొలి జాబితాలో రాజాసింగ్‌కు గోషామహల్ నుంచి మరోసారి అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో భారీ ర్యాలీతో రాజాసింగ్ పార్టీ కార్యాలయానికి వచ్చారు.

## నేపాల్‌ను భయపెట్టిన భూకంపం.. భయంతో పరుగులు తీసిన జనం



నేపాల్ రాజధాని కఠ్మాండును ఈ ఉదయం భూకంపం కుదిపేసింది. దాని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.1గా నమోదైంది. భూ ప్రకంపనలతో వణికిపోయిన జనం భయంతో రోడ్లపైకి వచ్చి పరుగులు తీశారు. భూకంప కేంద్రం ధడింగ్‌లో ఉన్నట్టు నేపాల్ జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన సంస్థ తెలిపింది. ఉదయం 7.39 గంటల సమయంలో భూకంపం సంభవించింది. బాగ్‌మతి, గండకి ప్రావిన్సుల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. అయితే, ఈ భూంకంపం కారణంగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం సంభవించలేదు. నేపాల్‌లో భూకంపాలు సర్వసాధారణ విషయంగా మారిపోయాయి. 2007లో ఇక్కడ సంభవించిన భూకంపంలో దాదాపు 9 వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

## నేను ప్రధాని అయితే భారత్ తో సత్సంబంధాలు

- మొదటి పేజీ తరువాయి
కోసం ట్రూడో పాకులాడేందుకు ప్రయత్నించారు. ఈ వ్యవహారంలో ట్రూడో వ్యవహరించిన తీరును పొయిలీవ్రే సైతం తప్పుబట్టారు. భారత్ తో ద్వైపాక్షిక సంబంధాల నిర్వహణ ట్రూడోకు తెలియదని విమర్శించారు. భారత్ లో ట్రూడో ఓ జోకర్ గా మారిపోయినట్టు వ్యాఖ్యానించారు. నేపాల్ కు చెందిన నమస్తే రోడియో టొరంటో మీడియా సంస్థకు ఇంటర్వ్యూలో భాగంగా పొయిలీవ్రే ఈ వ్యాఖ్యలు చేశారు. కెనడా దౌత్యవేత్తలను దేశం విడిచి వెళ్లాలని భారత్ కోరడంపై పొయిలీవ్రేకి ప్రశ్న ఎదురైంది. "అసమర్థుడు, నైపుణ్యాలు తెలియని వాడు"అంటూ ట్రూడోని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కెనడా ఇప్పుడు దాదాపు అన్ని ప్రపంచ అగ్రగామి దేశాలతో పెద్ద వివాదాలు కొని తెచ్చుకుంటున్నట్టు చెప్పారు.

కెనడా భారత్ తో ఎంతో నైపుణ్యాత్మకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. తాను కెనడా ప్రధాని అయితే భారత్ తో సంబంధాలను పునరుద్ధరిస్తానని ప్రకటించారు. "ప్రపంచంలో భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. రెండు దేశాలూ విభేదాలు కలిగి ఉండడం, ఒకరికి ఒకరు జవాబుదారీగా ఉండడం మంచిదే. కానీ, వృత్తి నైపుణ్యాలతో కూడిన బంధం కలిగి ఉండాలి" అని పేర్కొన్నారు.

## బోర్డు తిప్పేసిన రాథారాం మార్కెటింగ్ కంపెనీ.. లబోదిబోమంటున్న బాధితులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ మాదాపూర్ లో రాథారాం మార్కెటింగ్ కంపెనీ బోర్డు తిప్పేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.2వేల కోట్ల వరకు వసూలు చేసి ఉంటారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్క ఎన్టీఆర్ జిల్లా దుగ్గిరాలపాడులో రూ.5కోట్ల వసూలు చేశారని తెలుస్తోంది. రాథారాం కంపెనీ ఎండీ గుదే రాంబాబు తమ ఊరివాడని నమ్మితే నిండా ముంచేశారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ డబ్బులే కాక తమ బంధువుల దగ్గర కూడా అప్పులు తెచ్చి కంపెనీలో డబ్బులు పెట్టామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూటికి 2 రూపాయల వడ్డీ ఇస్తామంటూ రాథారాం కంపెనీ పెట్టుబడులు ఆకర్షించారు . స్థానికులే కావడంతో చాలామంది పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు మోసపోవడంతో రాంబాబు ఇంటివద్ద బాధితులు నిరసనకు దిగారు. తమకు న్యాయ చేయాలని డిమాండ్ బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

# ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ





**ఖమ్మం శుభ తెలంగాణ :**ఖమ్మంలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు ఖమ్మం మున్సిపల్ ఆఫీస్,మున్నేరు వాగు సమీపంలో సందడి చేస్తూ బతుకమ్మ ఆడారు. ఆడపడుచులు బతుకమ్మ గురించి మాట్లాడుతూ.. మనిషికి ప్రకృతే జీవం.. సేదదీర్చే స్నేహితురాలు.. అక్కున చేర్చుకునే అమ్మ. మనల్ని అలాంటి ప్రకృతితో మమేకం చేసే పండుగే బతుకమ్మ. మన రాష్ట్రంలో అతి పెద్ద పండుగ అయిన బతుకమ్మ ప్రకృతితో మనకు ఉన్న విడదీయలేని అనుబంధానికి సంకేతం. ప్రకృతిలో కలిసిపోయి సేదదీరే మనిషి ఈనాటి బిజీ జీవితాల్లో తోటి మనుషులతోనే కలువలేకపోతున్నాడు. గునుగు, తంగేడుపువ్వులతో కొప్పురం రూపంలో పూలబతుకమ్మను పేర్చి, శిఖరం లేదా సిగమీద గుమ్మడి పువ్వుంచి, పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. పూజపువ్వులను తొక్కుట్లవెయ్యని ఆచారమే బతుకమ్మలను నీళ్ళలో వదిలే సంప్రదాయమైంది. సాధారణంగా హిందువులు ఆచరించే పండుగలన్నిట్లో అటు సామాజిక ఇటు శాస్త్రీయ కోణాలు దర్శనిమిస్తాయి. అంతర్లీనంగా సమాజానికి తమ కర్తవ్యాన్ని గుర్తుకు తెస్తాయి. అయితే%ా% బతుకమ్మ పండగకు ప్రకృతి రమణీయతకు విడదీయరాని అనుబంధం ఉందనేందుకు నిదర్శనంగా బతుకమ్మలను ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలు, ఆకులతో ఆకర్షణీయంగా తయారు చేసి భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకుంటుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు 'బొడ్డెమ్మ'ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు. ఈ పూలపండుగ బతుకమ్మ ఎంగిలిపూలతో మొదలుపెట్టి సద్దులబతుకమ్మతో ముగిసిపోతుంది. ఇది తెలంగాణా ప్రాంతానికే చెందడం మన గొప్ప సంస్కృతికి సాక్ష్యం. కూష్మాండినికి ప్రతీకగా గుమ్మడిపువ్వును పూజించే ఆచారమే బతుకమ్మగా మారిందని కొందరి అభిప్రాయం.

## పులిగిల్ల గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఏడాదికి ఒకసారి వచ్చే బతుకమ్మను రంగు రంగు పూలతో పేర్చి అందంగా అలంకరించి గ్రామంలోని ముఖ్య కూడళ్ల వద్ద మహిళలంతా ఒకే దగ్గర చేరి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ బతుకమ్మ పండుగను జాతీయ పండుగగా కూడా ప్రభుత్వం గుర్తించింది.తెలంగాణ పండుగలో ముఖ్య పండుగ మన బతుకమ్మ పండుగనే జాతీయ పండుగగా గుర్తించిన తర్వాత ఈ బతుకమ్మ పండుగ గురించి తెలంగాణ ప్రజలకి దీని ప్రాముఖ్యత గురించి తెలిసి వచ్చింది. అందుకోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతి బతుకమ్మ పండుగకి ప్రతి మహిళకి చీరలు కూడా పంపిణీ చేస్తుంది. ఈ బతుకమ్మ కార్యక్రమాన్ని తిలకించడానికి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దినీ అవతారంలో అమ్మవారు



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో శాంతినగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుచున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం 8వ రోజు అయినటువంటి శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి రంగురంగుల పుష్పాలతో నైవేద్యం సమర్పించి సందర్భంగా ఎలగందుల సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 15వ తారీఖు నుండి 24వ తేదీ వరకు జరిగే నవరాత్రి ఉత్సవాలలో భక్తులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కోలిచి తల్లి కృపకు పాత్రులు కాగలరని మండప పూజారి ప్రసాద్ శర్మ తెలియజేశారు. ఇట్టి పూజ కార్యక్రమంలో శాంతినగర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పోయిరా బతుకమ్మ పోయిరావమ్మ... మళ్లీ రా బతుకమ్మ మళ్లీ రావమ్మా...





● బతుకమ్మ ఆటను తిలకించిన గ్రామ పెద్దలు

**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలోబతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఏడాదికి ఒకసారి వచ్చే బతుకమ్మను రంగు రంగు పూలతో పేర్చి అందంగా అలంకరించి గ్రామంలోని ముఖ్య కూడళ్ల వద్ద మహిళలంతా ఒకే దగ్గర చేరి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ బతుకమ్మ పండుగను జాతీయ పండుగగా కూడా ప్రభుత్వం గుర్తించింది.తెలంగాణ పండుగలో ముఖ్య పండుగ మన బతుకమ్మ పండుగనే జాతీయ పండుగగా గుర్తించిన తర్వాత ఈ బతుకమ్మ పండుగ గురించి తెలంగాణ ప్రజలకి దీని ప్రాముఖ్యత గురించి తెలిసి వచ్చింది. అందుకోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతి బతుకమ్మ పండుగకి ప్రతి మహిళకి చీరలు కూడా పంపిణీ చేస్తుంది. ఈ బతుకమ్మ కార్యక్రమాన్ని తిలకించడానికి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏం ఏ నగర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**శుభ తెలంగాణ :** మియాపూర్ పరిధిలో లో ని ఎం ఏ నగర్ లోబతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఏడాదికి ఒకసారి వచ్చే బతుకమ్మను రంగు రంగు పూలతో పేర్చి అందంగా అలంకరించి గ్రామంలోని ముఖ్య కూడళ్ల వద్ద మహిళలంతా ఒకే దగ్గర చేరి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.తెలంగాణ పండుగలో ముఖ్య పండుగ మన బతుకమ్మ పండుగనే జాతీయ పండుగగా గుర్తించిన తర్వాత ఈ బతుకమ్మ పండుగ గురించి తెలంగాణ ప్రజలకి దీని ప్రాముఖ్యత గురించి తెలిసి వచ్చింది. ఈ బతుకమ్మ కార్యక్రమాన్ని తిలకించడానికి కాలనీ వాసులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యం, ఉద్యోగాలు కావాలంటే బీఎస్పీకి ఓటెయ్యండి..

● బర్లు, గొర్లు కావాలంటే టిఆర్ఎస్ కి ఓటేయండి...
● ఎల్బీనగర్ బీఎస్పీ ఇన్చార్జ్
● జక్క యాదగిరి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు జెన్ని శ్రీనివాస్ ఆధ్వర్యంలో హయత్ నగర్ డివిజన్లోని పలు కాలనీలలో బీఎస్పీ ఎల్బీనగర్ ఇన్చార్జ్ జక్క యాదగిరి పర్యటించారు. డివిజన్లోని ప్రజలందరినీ కలుస్తూ కెసిఆర్ పదేళ్లు పరిపాలించిన గాని, బీసీల కుల గణన చేయలేదని, కులాల పేరు మీద కమ్యూనిటీ హాల్లు కట్టిస్తామని, బీసీలకు బర్లు, గొర్లు, చాపలు ఇస్తామని చెప్తుండే గాని బీసీలకు ఎమ్మెల్యే సీట్లు, ఎంపీల సీట్లు ఇస్తామని మాత్రం అనట్లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల కులగనన జరగాలన్న, అన్ని సామాజిక వర్గాలకు విద్యా, వైద్య, ఉద్యోగం అందాలి అన్న బి .ఎస్పీ పార్టీతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల్ని నట్టేట ముంచుదామని కెసిఆర్ అలిమి కానీ హామీలను ఇస్తున్నాడని జక్క యాదగిరి విమర్శించారు. మన తెలంగాణ రాష్ట్ర అప్పు 2014 లో 60 వేల కోట్లు ఉంటే, ఇప్పుడు 2023లో దాదాపు 6 లక్షల కోట్ల అప్పు అయిందని అన్నారు. ఈ అప్పు మొత్తం మళ్లీ మన నుండే కేసీఆర్ వసూలు చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు జెమిని శ్రీనివాస్, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు అనగల్ల స్వామి, ఎర్ర అశోక్, అనిల్ యాదవ్, వలిజాల యాదయ్య, గుత్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ మండలంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లాలో నీ అన్ని గ్రామాలలో ఉతత్సాహంగా బతుకమ్మ సంబురాలలో రామరామ ఉయ్యాలో, రామనే శ్రీరామ ఉయ్యాలో, అంటు ఉయ్యాల పాటలు, జానపదంలో నుంచి వచ్చే తెలంగాణ పాటలతో రాష్ట్రం మార్మోగనుంది. నేటి నుంచి....తొమ్మిది రోజుల పాటు మహిళలు ఎంతో ఘనంగా నిర్వహించే ఈ పండుగకు ఎంతో విశిష్టత కూడా ఉంది. అడవిపూలైన గుమ్మడి, తంగేడు, బంతి, గునుగు, తామరలాంటి పూలతో అందంగా అలంకరించి అనంతరం వాడవాడనా మహిళలంతా ఒకేచోట చేరుకుని సాయంత్ర సమయాల్లో అమ్మవారి పాటలు జానపద నృత్యాలు, కోలాటాలు ఇలారకరకాలుగా తొమ్మిదిరోజులపాటు అమ్మవారిని కొలుస్తారు. తొమ్మిదో రోజున పెద్ద బతుకమ్మలను పేర్చి మహిళలంతా వాయనాలు ఇచ్చుకుని గ్రామచెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు.

చెరువులో పూలు వేస్తే

వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన పూల బతుకమ్మలను గ్రామంలోని చెరువులో నిమజ్జనం చేయడం అనవాయితీ. అయితే అనాదిగా వస్తున్న ఈ ఆచారం వెనుక శాస్త్రపరిజ్ఞానం కూడా ఉందని పెద్దలంటున్నారు. వర్షాకాలంలో వచ్చి చేరిన నీటిలో....ప్రజలకు హానిచేసే అతిసూక్ష్మక్రిములుంటాయని చెరువులో వేసే బ్రతుకమ్మపూలతో క్రిములు నశింపచేస్తాయని దీంతో చెరువునీటిని వాడినవారికి%ా% కలరా,మలేరియా లాంటి వ్యాధులు సోకకుండా ఉంటాయని చెబుతున్నారు. అలాగే శరద్‌ఋతువులో ప్రారంభమయ్యే శరన్నవరాత్రుల్లో గౌరమ్మ రూపంలో అమ్మవారిని కొలుస్తుంటారు. అయితే పూలన్నీ శ్రీచక్ర స్వరూపంలో పేర్చి అందులో మధ్యన పసుపుతో తయారు చేసిన గౌరమ్మలను ఉంచి అమ్మవారి పాటలతో ప్రదక్షణా పూర్వకంగా తిరగడం వల్ల అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని భక్తుల విశ్వాసం. భాద్రపద అమావాస్య మొదలుకుని ఎనిమిదిరోజుల పాటు చిన్నబ్రతుకమ్మలను పేర్చిన మహిళలు%ా% తొమ్మిదవరోజున పెద్దబ్రతుకమ్మలను తయారు చేసి పూజించిన అనంతరం డప్పుచప్పుళ్ల మధ్య గ్రామంలోని నిర్దేశిత ప్రాంతానికి వెళ్తారు. మహిళలందరు ఒకేదగ్గర చేరుకుని కొత్తబట్టలు,సత్తుపిండ్లు ఇలా అన్ని సమకూర్చుకున్నతర్వాత వాయనాలు ఇవ్వడంతో బ్రతుకమ్మ పండుగ పూర్తవుతుంది. తొమ్మిదిరోజుల పాటు మహిళలు చేసుకునే అతిపెద్ద పండుగకూడా బ్రతుకమ్మ అనే చెప్పవచ్చు.

బతుకమ్మ కథ ఒక ఊరిలో కరువు కాటకాలు సంభవించి ఆ గ్రామప్రజలంతా కరువుతో అల్లాడుతున్న సమయంలో గ్రామస్తులకు తంగేడు పూల చెట్ల పొదల్లో ఒక పాప కనిపించిందని,దీంతో ఆ గ్రామస్తులందరు కలిసి ఆ పాపను చేరదీశారట. అప్పటి నుంచి ఆ గ్రామంలో పంటలు సమృద్ధిగా పండి ప్రతి ఇంటా సిరిసంపదలు కురిసాయని....ఆ గ్రామస్తుల బతుకులు బాగు పడడంతో ఆ పాపకు బతుకమ్మ పేరు పెట్టారని అప్పటినుంచే బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నట్లు చరిత్ర చెబుతోంది. పంట చేతికి వచ్చి చేతిలో డబ్బులు వచ్చే సమయంలో గ్రామస్తులందరు చిన్నాపెద్ద అనే తేడా లేకుండా కలిసి ఉండడమే బతుకమ్మ పండుగలోని పరమార్థం. తెలుగు వారికి ధీటుగా మార్వాడీ,గుజరాతీలు కూడా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని దాండియా ఆడడం ప్రత్యేకమని చెప్పవచ్చు.

## కంగ్టి లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ ఆడిన సర్పంచ్ సుగుణ-గంగాధర్





**శుభ తెలంగాణ :**అచ్చమైన తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే మన ఆడపడుచుల పండుగ బతుకమ్మ పండుగ సంబురాలు ఆదివారం రోజు మండల కేంద్రమైన కంగ్టి లో ఘనంగా జరిగాయి.ముందుగా తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి మహిళలు మరియు యువత చిన్న పిల్లలు అంత కలిసి బతుకమ్మ ను మధ్యలో ఉంచి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ అట పాటలతో ఆడిపాడారు. సంప్రదాయ నృత్యాలతో కోలాటాలు చిన్న పిల్లలు మరియు పెద్దలు కలిసి సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బతుకమ్మ పండుగ జరిపారు.అనంతరం బతుకమ్మలన్నింటిని ఊరి చివరిలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. బతుకమ్మ అన్ని చివరి రోజు నిమజ్జనం చేయడం అనవయంతి

# గంగారాం లో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్,బీజేపీ పార్టీలకి చెందిన నాయకులు,కార్యకర్తలు

- గంగారాం లో జరిగిన ఆత్మీయ సమావేశంకు ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ కి బతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన మహిళ సోదరిమణులు
- బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు
- ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదే
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని గంగారాం విలేజ్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ మరియు బీజేపీ పార్టీల కి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు, యువకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బీఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ ఎస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆరెక పూడి గాంధీ.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ గంగారాం విలేజ్ ను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు, పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని , ఈ రోజు యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉంది అని,యువత ఈ రోజు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి గా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటాను అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరుగుతుంది అని, ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఆశీర్వాదిస్తున్నారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం అన్నారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నుండి, బీజేపీ పార్టీ నుండి పెద్ద ఎత్తున యువత, నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, మరియు వారి ఆశీర్వాదం తో, వారి సూచనలు,సలహాలతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని, శేరిలింగంపల్లి లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయింది అని ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ తెలియచేశారు.. ప్రతి ఒక్కరు బీఆర్ ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని, బీఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడి బంగారు తెలంగాణలో భాగస్వాములం అవుదామని గాంధీ పేర్కొన్నారు. అదేవిదంగా ముఖ్య మంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ నిర్మాణము కోసం ఎంతో కృషి చేస్తున్నారని ,మైనార్టీ ల సంక్షేమానికి కృషి చేస్తున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, అనేక సంక్షేమ పథకాల తో అలరిస్తున్నారు అని, అందులోభాగంగా కల్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ షాదీ ముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లకు 1 ,00 ,116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని , ఆసరా పింఛన్లు ,ఒంటరిమహిళా పింఛన్లు,కెసిఆర్ కిట్,కంటి వెలుగు ,రైతు బంధు ,రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు,మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి అనేక గొప్పసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని ప్రభుత్వ విప్ గాంధీ తెలియజేసారు. ప్రతి ఒక్కరు సైనికుడిగా పనిచేయాలని, తెరాస పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడి బంగారు తెలంగాణలో భాగస్వాములం అవుదామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్,హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాలా హరీష్ రావు, ,చందనాగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ,ప్రవీణ్, , రామకృష్ణ గౌడ్,విమల్ కుమార్,రాజు ముదిరాజ్,కంది జ్ఞానేశ్వర్, భగత్ ముదిరాజ్,హమీద్ భాయ్, ఇస్మాయిల్,హనీఫ్,అక్బర్ ఖాన్,గోపి,వీరేందర్,బాలరాజు యాదవ్, సాయి,రోహిత్,శివ,కల్యాణి,సరిత,, భేమ్మమ,ఉదయ్, విరేష్,ఇబ్రహీం,జమిర్ లింర, ,మరియు వార్డ్ మెంబెర్స్ ,కమిటీ మెంబెర్స్ ఈ కార్యక్రమంలో గంగారం విలేజ్ మరియు సుభాష్ నగర్ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ అర్ స్ పార్టీ అభిమానులు మరియు వివిధ కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారుబీఆర్ఎస్ పార్టీ లో చేరిన ముఖ్య నాయకులు అదిల్, అసన్,సాదిక్, సబీర్, అలీ,సాయిద్, సాజిద్, సమీర్,ఇబ్రహీం, అమీర్, రహమాన్, సమీర్, రిజ్వాన్,జాకీర్,అమాన్, ఆర్షద్, సల్మాన్ మరియు తదితరులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగినది.

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దాత్రినాథ్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ చేరికలు



**శుభ తెలంగాణ :**ఈరోజు 109 హఫీజ్ పేట్ డివిజన్ లో బి ఆర్ ఎస్ యువ నాయకులు ధాత్రీనాత్ గౌడ్ ఆధ్వర్యంలో సాయినగర్ కు చెందిన యువకులు దాదాపు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమాకాంత్, మనోహర్, జాన్, లోకేశ్,దత్తు, స్వామిదాస్,విల్సన్, జనప్రియ శ్రీనివాస్, ప్రజయ్ సిటీ నాయుడు, గౌతమ్ జ్ఞాని, రాపోలు రమేష్ తదితరులు పాల్గొన్నారు....

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ





**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2,జన్మభూమి కాలనీ, ఎల్లమబండ లో జరిగిన దసరా పర్వదినం సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్, కాశినాథ్ యాదవ్, కృష్ణ రావు, బోయ కిషన్,పోశెట్టి గౌడ్, బాస్కర్ రెడ్డి, మధు, ప్రజ్వల్, తదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు,కార్పొరేటర్లకు ,ప్రజాప్రతినిధులకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, శ్రేయభిలాషులకు, ఆత్మీయులకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి దసరా పర్వదిన శు భాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, చెడు పై గెలిచే విజయానికి ప్రతీకగా దసరా పర్వదినం జరుపుకుంటారని, ,ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని , అదేవిదంగా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన పండుగ అని,అందరికి విజయం కలగాలని కోరుకుంటున్నానని, పండుగ ను చక్కటి వాతావరణం లో కుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా,సంతోషకరంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ గాంధీ పిలుపునివ్వడం జరిగినది.

## ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ని కలిసిన చిట్టేడ్డి అభితేజ్ రెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :** భారతీయ జనతా పార్టీ యువ నాయకులు చిట్టి అభితేజ్ రెడ్డి. (నాని)భారత ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్ నీ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పుంజుకుని యువత ప్రభావం ఉంటుందని అందుకే భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో మంచి ఆదరణ ఉందని యువతకు ప్రాముఖ్యం కలిగిన అన్ని రంగాలలో విద్యాభివృద్ధికి బిజెపి పార్టీ ఎంతగానో కృషి చేస్తుందని ఆమె తెలియజేశారు.

## స్వేచ్ఛగా ఎన్నికల కోసం స్థానిక ప్రజలకు బిల్డప్ కాన్ఫరెన్స్, సీఐఎస్ఎఫ్ బలగాల తో ఫుట్ పెట్రోలింగ్





**శుభ తెలంగాణ :** అసెంబ్లీ ఎన్నికలు-2023 దృష్ట్యా, ఈరోజు సాయంత్రం డీసీపీ మాదాపూర్ సార్, అడిషనల్ మియాపూర్ పీఎస్ పరిధిలోని మార్తాండనగర్, ప్రేమ్నగర్, ఆదిత్య నగర్, సుభాష్చంద్రబోస్ నగర్, న్యూ హఫీజ్పేట్ ఏరియాలో డీసీపీ సర్, ఏసీపీ మాదాపూర్ సర్, ఏసీపీ మియాపూర్ , ఇన్స్పెక్టర్లు ఏనిమిది ఎస్ఎల్ఎస్ తోపాటు సీఆర్పీఎఫ్ మహిళా, సీఐఎస్ఎఫ్ బలగాలు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. మరియు సాఫీగా, నిష్పక్షపాతంగా మరియు స్వేచ్ఛగా ఎన్నికల కోసం స్థానిక ప్రజలకు బిల్డప్ కాన్ఫరెన్స్ చర్యలు. ఈ మార్చ్లో మొత్తం 150 మంది పోలీసు ర్యాంకర్ లు పాల్గొని విజయవంతంగా చేయడం జరిగింది.

## సంవత్సరాల తరబడి అడిగితే ..ఎన్నికలకు ముందు శిలాఫలకాల హడావిడి

**ఈర్ల చెరువు దగ్గర బతుకమ్మ పండుగను జరుపుకోవటానికి మరమ్మత్తులకు నిధులు మంజూరు - అరకొర పనులు**

**బతుకమ్మ పండుగను ఎలా జరుపుకోవాలనీ వాపోతున్న గ్రామస్తులు**

**కబ్జాలపై పెట్టిన దృష్టి ,ప్రజల అవసరాలపై కూడా పెట్టాలి..**

**గెలిచిన వెంటనే పరిష్కరిస్తాం.....బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**ఈరోజు మదీనా గుడా విలేజ్ లో స్థానిక వాసుల పిలుపుమేరకు ఈర్ల చెరువును సందర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, తదనంతరం వారు మాట్లాడుతూ చాలా రోజుల గా ఈర్ల చెరువును బాగు చేయాలని బతుకుమ్మ పండుగ జరుపుకోవడానికి, మరియు వాకర్స్ కు, అన్ని విధాలుగా ఇబ్బందిగా ఉందని గ్రామస్థులు చాలా రోజుల నుండి వినతిపత్రాలు ఇస్తూ వస్తున్నారని , మేయర్ గారేమో దత్తత తీసుకొని కోటి రూపాయలు కేటాయించారు గానీ పనులు చేసింది శూన్యం అని ఎద్దేవా చేసారు, ఎమ్మెల్యే గారేమో ఎన్నికలు వస్తున్నాయని హడావిడి గా బతుకమ్మ పండుగను జరుపుకోవడానికి వీలుగా మరమ్మత్తుల పనులకోసం 34.50 లక్షల రూపాయలు నిధులు మంజూరు అవగా పనులేమో చేసింది 2 నుండి 3 లక్షల రూపాయలకు మిగతా డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయో చెప్పాలని డిమాండ్ చేశారు , మహిళలు ఎక్కడ బతుకమ్మ ఆడాలి అని ప్రశ్నించారు, బి.ఆర్.ఎస్ నాయకుల పనితీరు తో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు, గ్రామంలో కమిషన్లు ,కబ్జాలపై ఉన్న దృష్టి ప్రజల అవసరాలపై , వారి సమస్యలపై ఉంటే బాగుంటుందని హితవు పలికారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజలు భారతీయ జనతా పార్టీ నీ గెలిపించడానికి సిద్దంగా ఉన్నారని, గెలిచిన వెంటనే ఈ సమస్యలను పరిష్కరించి తీరుతామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో వినోద్ రావు, యాదగిరి, ఎల్లేశ్, అశోక్ గౌడ్ ,శంకర్ యాదవ్ ,శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు , బండారి యాదవ్, దయాకర్ రెడ్డి, భరత్, శివా , రవి ముదిరాజ్ ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.




## వల్మిడి గ్రామంలో బతుకమ్మ సంబరాలు .



**శుభ తెలంగాణ :**పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.

## బిజెపి అభ్యర్థిగా గూడూరు నారాయణరెడ్డిని ప్రకటించడం పట్ల నాయకుల హర్షం

- మండల నాయకులు కొత్త రామచంద్రు



**వలిగొండ శుభ తెలంగాణ :**)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా గూడూరు నారాయణరెడ్డిని ప్రకటించిన సందర్భంగా వలిగొండ మండల నాయకులు కొత్త రామచంద్రు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలతో ప్రజలు చాలా ప్రయోజనాలు పొందారని, తద్వారా బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించి దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజలకు అపార నమ్మకం ఉన్నదని కనుక భువనగిరికిలాపై కాషాయ జెండాను కచ్చితంగా ఎగురవేస్తామని కూడా ఆయన అన్నారు


# చలమల్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- పేదలు సుఖంగా బతకాలంటే ఇందిరమ్మ రాజ్యమే రావాలి
- చౌటుప్పల్ కాంగ్రెస్ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**రానున్న ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్, భాజపాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉండాలని చౌటుప్పల్ కాంగ్రెస్ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో పేద ప్రజలకు అనేక పథకాలు అందించినట్లు చెప్పారు. భూమిలేని పేదలకు భూములను పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు. తెలంగాణ ఏర్పడితే నిధులు, నీళ్లు, ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయంటే అప్పటి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ అప్పులపాలు చేసిండు తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రంలో బహుళార్ధక సాధక ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.రానున్న ఎన్నికల్లో మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం, రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి చలమల్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రతి కుటుంబానికి రేషన్ ఇవ్వడంతో పాటు, ప్రతినెల బియ్యం,9 రకాల సరుకులు అందిస్తామన్నారు. నిరుద్యోగులకు 4,000 రూపాయల భృతి,డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు,ఇల్లులేని కుటుంబాలకు ఇల్లు స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలను ఇవ్వటానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అంతేకాక కార్పొరేట్ స్థాయిలో విద్యాసంస్థలు ఏర్పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వివాహం చేసుకునే ఆడబిడ్డలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం వంటి పథకాలు ఎన్నో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడగానే ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు. అలాగే నిరుద్యోగులకు ఒకేసారి రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే సిద్ధంగా ఉందని అన్నారు.



# పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు నిర్వహించిన పాన్ ఇండియా నృత్యోత్సవం - 2023





**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**ప్రపంచ దినోత్సవం మరియు విజయదశమి సందర్భంగా 22-10-2023 పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నెల్లూరు నిర్వహించిన పాన్ ఇండియా నృత్యోత్సవం - 2023 అవార్డ్ ప్రదానోత్సవం సందర్భంగా గాయకులు మరియు కవి శ్రీ రవీంద్రబాబు అరవా కు సూపర్ సింగర్ అవార్డు ప్రదానం చేసారు. సభలో వీరు కొన్ని సినీ గీతాలు ఆలపించి అలరించారు. పినాకిని సంస్థ అధ్యక్షులు శ్రీ మురళీమోహన్ రాజు, ఎస్.ఆర్.ఆర్ సంస్థ అధ్యక్షులు రామచంద్రరావు వీరిని గొప్పగా సన్మానించటమే కాకుండా వీరి ధర్మపత్నిని కూడా వీరితో పాటుగా సన్మానించారు.రవీంద్రబాబు అరవా ఎన్నో సభలలో తన గాత్రంతో ప్రేక్షకులను అలరించారు.అలాగే డాక్టర్ వి.డి.రాజగోపాల్ రచించిన మువ్వన్నెల జెండా గజల్ ను స్వరకల్పన చేసి పాడి మన్ననలు పొందారు.ఈ గజల్ ను తిరుపతిలో డాక్టర్ వి.డి.రాజగోపాల్ నిర్వహించిన పూర్వ విద్యార్థుల సన్మానసభలో గజల్ శ్రీనివాస్ తరువాత పాడి అందరి మనసులు చూరగొన్నారు. ఇదంతా డాక్టర్ వి.డి.రాజగోపాల్ ఇచ్చిన స్ఫూర్తి అని అంటారు
వీరు.అలాగే డాక్టర్ వి.డి.రాజగోపాల్ వ్రాసిన తెలంగాణ గీతం, మేలుకో రైతన్నా గీతం ,గనులండి గనులు గీతం, మరచితివా ఓ దేవా గీతాలను స్వరపరిచి అనేక సభలలో పాడి వారు తన ప్రతిభకు పట్టం కట్టారని గొప్పగా చెప్పుకుంటారు. ఇదేవిధంగా డాక్టరు వి.డి.రాజగోపాల్ తన సిన్సియారిటిని నమ్మి
మహర్షి వాల్మీకి గ్రూపుకు అడ్మిన్ గా చేయటం వారికి ఎంతో ఋణపడి ఉన్నానని చెపుతారు.
ఇదేవిధంగా డాక్టర్ కోదాటి అరుణ తన గళాన్ని విని డాక్టర్ వి.డి.రాజగోపాల్ కి పరిచయం చేసారని వీరు కూడా వీరు నిర్వహించే అరుణరాగాలు, అరుణోదయం గ్రూపులకు తనను అడ్మిన్ గా చేయటం పూర్వజన్మ సుకృతం అని చెప్పుకుంటారు. అలాగే ఈ రోజు కవిగా, గాయకునిగా ఎంతోమంది మిత్రులను, అభిమానులను సంపాదించారు.
వీరి కవితలు కూడా సమాజానికి మేలుచేసే విధంగా ఉన్నాయని ఎంతో మంది మెచ్చుకుంటూ ఫోన్ చేస్తూ ఉంటారు.
ఈ మధ్య వీరు వ్రాసిన భ్రూణ హత్యలు మానండి అనే కవిత ప్రతి ఒక్కరినీ కదిలించింది.గిడుగు రామమూర్తి పంతులు మునిమనుమరాలు కాంతికృష్ణ వీరికి ఫోన్ చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలా వీరు సమాజానికి మేలుచేసే విధంగా వ్రాస్తూ ఇంకో ప్రక్క తన గాత్రంతో ప్రేక్షకులను ఆనందింపచేస్తూ ముందుకు సాగుతున్నారు.

# గులాబీ జెండా ఎత్తుకున్న ఉప్పల్ యువత

- పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన వందలాది మంది యువకులు
- ఉప్పల్ లో భారీ ర్యాలీ





**శుభ తెలంగాణ :**ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి గారి గెలుపే లక్ష్యంగా ఉప్పల్ యువత ఏకమవుతోంది. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్, చిలుకానగర్ కు చెందిన వందలాది మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రెండు డివిజన్లకు చెందిన పలువురు మహిళలు, కాలనీల వాసులు కూడా పార్టీలో చేరారు. వీరికి ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారు, ముఖ్య నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. అంతకుముందు ఉప్పల్ లోని సాయిరాం నగర్, సాయిబాబా నగర్, విజయపురి కాలనీ, శాంతి నగర్ మీదుగా ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకు పూడూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

# బి ఆర్ ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం శేరిలింగంపల్లి బీ అర్ స్ అభ్యర్థి అరేకపూడి గాంధీ



**శుభ తెలంగాణ :** శేరిలింగంపల్లి హాఫిజ్ పెట్ 109 డివిజన్ పరిధిలోని ఉన్న గంగారాం విలేజ్ లో జరిగిన బీ అర్ స్ పార్టీ మీటింగ్ లో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి బీ అర్ స్ అభ్యర్థి శ్రీ అరేకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ పెట్ 109 డివిజన్ బీ అర్ స్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ బి. అర్ ఎస్ పార్టీ అభ్యర్థి అరేకపుడి గాంధీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం అని దానికి అభిమానుల, కార్యకర్తల సహకారము సమష్టి కృషి తో సమన్వయము తో పని చేయాలనీ అన్నారు
,చందనాగర్ డివిజన్ బీ అర్ స్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి , వాల హరీష్,లక్ష్మారెడ్డి,ప్రవీణ్,వసలి చంద్రశేఖర్, రామకృష్ణ గౌడ్,విమల్ కుమార్,రాజు ముదిరాజ్,కంది గ్యానేశ్వర్, భగత్ ముదిరాజ్,హమీద్ భాయ్, ఇస్మాయిల్,హనీఫ్,అక్బర్ ఖాన్,గోపి,వీరేందర్, సాయి,రోహిత్,శివ,కల్యాణి,సరిత,, భేమ్మమ,ఉదయ్, విరేష్,ఇబ్రహీం,జమిర్ లింర, బాలరాజు యాదవ్,మరియు వార్డ్ మెంబెర్స్ ,కమిటీ మెంబెర్స్ ఈ కార్యక్రమంలో గంగారం విలేజ్ మరియు సుభాష్ నాగర్ సంభందించిన బీ అర్ స్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ కార్యకర్తలు, బీ అర్ స్ పార్టీ అభిమానులు మరియు వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మొవ్వ సత్య నారాయణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి నియోజకవర్గం వివిధ డివిజన్లలో శ్రీ రామ్ యూత్ అసోసియేషన్ మరియు దుర్గా భవాని ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ జగన్మాత అమ్మవారి శరన్నవరాత్రుల సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మొవ్వా సత్యనారాయణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శేరిలింగంపల్లి ప్రజలు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలో గోవర్ధన్ గౌడ్ , కుమార్ యాదవ్ , యోగి , రాఘవేందర్ రావు , నంద కుమార్ యాదవ్ , మహిపాల్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి , డి .ఎస్. ఆర్ కె ప్రసాద్ , సత్యనారాయణ , గిరి , ప్రశాంత్ , చిట్టా రెడ్డి ప్రసాద్ , అర్జున్ రెడ్డి , శుభన్ను , సుధాకర్ రెడ్డి , ప్రవీణ్ , ప్రకాష్ , అనిల్ , అర్జున్ , మున్నా , సందీప్ , ప్రదీప్ , మహేష్, శ్రీధర్ , రాజు శెట్టి , బాలరాజు , ప్రశాంత్ , శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్ , మహేష్ , పవన్ , శ్రీధర్ , రాజు , ఉదయ్ , మదన్ , విష్ణు మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


# పెద్ద కొండూరులో ఘనంగా బుగ్గ పోచమ్మ బోనాలు



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** చౌటుప్పల్ మండల కేంద్రంలోని పెద్ద కొండూరు గ్రామంలో యాదవులు పెద్ద ఎత్తున బీరప్ప కామరతి బుగ్గ పోచమ్మ బోనాలు అతి వైభవంగా ఆదివారం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత యాదవ సభ యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ గుండెబోయిన రూపమ్మ మల్లేశం యాదవ్, గుండెబోయిన ఇస్తారు యాదవ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్ యాదవ్, పాకం మల్లయ్య యాదవ్, గుండెబోయిన నరసింహా యాదవ్, గుండెబోయిన అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి అంటేనే విజయాలకు ప్రతీక

- జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు,
- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, గౌతమ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ దసరా (విజయ దశమి) పండగ విజయానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు దుర్గామాతను వివిధ అలంకరణలో పూజలు చేసి ఉపవాసదీక్షలు చేస్తారని, అనంతరం విజయదశమి (దసరా) రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని,భక్తిభావాలు విరసిల్లేలా ఈ పండగను జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని అన్నారు. దసరా పండగను జిల్లా లో ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు నైతిక భాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ లో చేరిన టేక్మాల్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మహ్మద్ ఆరిఫ్



**శుభ తెలంగాణ :**టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుంది. మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్, బిజెపి, బీఎస్పీ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఆదివారం రోజు టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. టేక్మాల్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,కుసంగి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కుసంగి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు మండల మలి దశ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ తో పాటు గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ 6 వ వార్డు సభ్యులు నాగరత్నం గౌడ్, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ వార్డు సభ్యులు పేరట్ల మొగులయ్య,(లడ్డు) కుంట మనయ్య, కుంట రమేష్, కురుమ సంఘం నాయకులు నాగమొల్ల శ్రీశైలం, పెద్దపురం యాదయ్య, ఎనగండ్ల ప్రవీణ్, పద్మశాలి సంఘం నాయకులు గొంటెల ఆశయ్య, కుమ్మరి సంఘం సభ్యులు కుమ్మరి రాజు, దళిత సంఘం సభ్యులు పీరిని మల్లేశం, బీజేపీ బూత్ కమిటీ సభ్యులు, రజక సంఘం నాయకులు చాకలి బుచ్చయ్య, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీధర్ రెడ్డిలు సిడబ్ల్యుసి శాశ్వత ఆహ్వానితులు, మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ గారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుసంగి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సుబ్బారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాకలి మాణిక్యం, మండల కో- ఆప్షన్ సభ్యులు షేక్ మజర్, మండల సీనియర్ నాయకులు మానిక్ కిషన్, కుసంగి గ్రామ సీనియర్ నాయకులు రామగళ్ల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్, దుర్గా గౌడ్, రాజు గౌడ్, పొట్ట రాజు, సుధాకర్ గౌడ్, మహేష్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యం.సి.పి ఐ యు పార్టీ అభ్యర్థి తుడుం అనిల్ కుమార్



**శుభ తెలంగాణ :**
హఫీస్ పెట్ డివిజన్ పరిధిలో దుర్గామాత ఆలయ ప్రాంగణంలో తాత్రినాత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎల్ఎఫ్ బలపరిచిన యం.సి.పి.యు పార్టీ అభ్యర్థి తుడుం అనిల్ కుమార్ ముదిరాజ్ నాయకులు పల్లె మురళి పాల్గొనడం జరిగింది

# రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం:ముత్తుముల





**కొమరోలు శుభ తెలంగాణ :**నాలుగున్నర ఏళ్ళ వైసీపీ పాలనలో అన్నీ రంగాల్లో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం అని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కొమరోలు మండలం అలసందలపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ మరియు బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న అశోక్ రెడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి మహిళలకు ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా ప్రజల పై ఆర్థిక భారాలు మోపుతూ ప్రజాధనాన్ని దోచుకుతింటున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి రాజ్యాంగ వ్యతిరేక పాలన చేస్తున్నాడని, గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజ్జం వెంకట రామి రెడ్డి, బిజ్జం రవీంద్ర రెడ్డి,ముత్తుముల సంజీవ్ ర్ డ్డి,బిజ్జల తిరుమల రెడ్డి, వీరంరెడ్డి కృష్ణ మోహన్,బిజ్జమ్ రోషి రెడ్డి, కైప శివకాశిరెడ్డి,బైల చెన్నయ్య, బిజ్జం కైలాస్ రెడ్డి,బిజ్జం రామకృష్ణారెడ్డి, గొడి ఓబుల్ రెడ్డి,కైప భాస్కర్ రెడ్డి,దొంత నారాయణ, బీజ్జం రామలింగారెడ్డి,బిజ్జం నారాయణరెడ్డి,బిజ్జం వెంకటరామిరెడ్డి,బిజ్జం వెంకటేశ్వర రెడ్డి,కామిరెడ్డి చిన్న రంగారెడ్డి,కైపా వెంకట్రెడ్డి ,కైపా బైపి రెడ్డి,కైప రమణారెడ్డి,బిజ్జం దశరథ రెడ్డి ,గుర్రం కృష్ణ బాబు,ఎద్దుల రమేష్ రెడ్డి,మూల వెంకటరెడ్డి,నాయుడు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన గూడూరి ఏరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం శుభ తెలంగాణ** :యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలందరికీ , తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు విజయదశమి శుభాకాంక్షలు ఓ ప్రకటన లో తెలియజేశారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అని అన్నారు. తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో దుర్గామాతను పూజిస్తారని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, దుర్గమ్మ దీవెనలు, ఆశీస్సులు అందరికీ ఉండాలని గూడూరి ఏరిక్షన్ బాబు ఆకాంక్షించారు.

# విజయదశమిశుభాకాంక్షలు:మంత్రి సురేష్



**యర్రగొండపాలెం శుభ తెలంగాణ** ::యర్రగొండపాలెం నియోజకవర్గం ప్రజలకు రాష్ట్ర పురపాలక పట్టణభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ విజయదశమి శు భాకాంక్షలు తెలియజేశారు. దేవి నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు దుర్గామాతను వివిధ రూపాల్లో భక్తిశ్రద్ధలతో పూజించిన ప్రజలు చెడుపై మంచి విజయం సాధించినందుకు జరుపుకునే దసరా పండుగను అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గంలోని ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి పనిలో విజయం చేకూరాలని, ప్రతి ఒక్కరు అత్యంత ఆనందంతో పండుగ జరుపుకోవాలని మంత్రి సురేష్ ఓ ప్రకటన లో తెలిపారు.

# చంద్రబాబు క్షేమంగా, నిర్దోషిగా విడుదల అవ్వాలి అని- ప్రత్యేక పూజలు చేసిన తెలుగు మహిళ నేతలు



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**టిడిపి అధినేత చంద్రబాబుకు మద్దతుగా చిలకలూరిపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో మహిళలు ఆందోళన చేస్తున్నారు.
చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టి వేధిస్తున్నారని మహిళలు తెలిపారు.
తెలుగు మహిళ విభాగమా ఆధ్వర్యంలో నేడు చిలకలూరిపేట పట్టణములో పోలేరమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు మహిళలు.
చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని త్వరగా విడుదల కావాలని వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని మహిళలు వేడుకున్నారు.
పోలేరమ్మ తల్లి కి కుంకుమ పూజ చేసిన మహిళలు.
ఇ జగన్మోహనరెడ్డి కి మంచి బుద్ధి నీ ప్రసాదించాలని,
త్వరలోనే దుష్ట పాలన అంతమమొందించి,
వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు ఘనవిజయం సాధిచలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో నదుపులని,మహిళా నేతలు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# నాదెండ్ల మండలం జంగాలపల్లి గ్రామంలో 9 కంటి వైద్య శిబిరం జనసేన పార్టీ నాయకులు పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో జరిగింది



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం జంగాలపల్లి గ్రామం లో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు పెంటేల బాలాజీ 9 వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు, పెంటేల బాలాజి క్యాంపు ప్రారంభం చేశారు, 145 మంది గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలియచేసారు, వీరిలో 18మందికి ఉచితంగా చుక్కడాలు తీపిస్తున్నామని అలానే 124 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందిస్తున్నామని తెలియచేసారు, గ్రామస్తులు బాలాజికి ఘన స్వాగతం పలికి వేణుగోపాల స్వామి గుడిలో, మేరిమాత మందిరంలో, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు, రాబోయే ఎలక్షన్లో పవన్ కళ్యాణ్ గారు మరియు జనసేన పార్టీ తెలుగుదేశం, బిజెపి కలిసి అధికారంలోకి రావాలని ప్రజలు అభిప్రాయం తెలియచేసారు. బాలాజి మాట్లాడుతూ ప్రజాభిమానం వెలకట్టలేనిదని వారికోసం పవన్ కళ్యాణ్ గారి బాటలోనే మేము కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇప్పటి వరకు వేలమందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించామాని, వందల మందికి ఉచితంగా చుక్కడాలు తీపించగలిగామని రాబోయే కాలంలో నియోజకవర్గం అంతటా ఇవే కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్య చిలకలూరిపేట నియోజకవర్గంగా మారుస్తామని తెలియచేశారు, ఈ కార్యక్రమంనకు సహకరించిన జంగాలపల్లి జనసేన నాయకులు జాన్ సైదా, కిరణ్, మస్తాన్, శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియచేసారు, ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచ్చయ్య, %+ణ% నాయుడు, అల్లం రాజా, యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మల్లా కోటి, కార్యదర్సులు పాపన హనుమంతరావు, బొందలపాటి సుబ్బారావు, పట్టణ నాయకులు అచ్చుకోల అరుణ్, టీ అనిల్, అరుణ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన 60 కుటుంబాలు



**యర్రగొండపాలెం శుభ తెలంగాణ :**యర్రగొండపాలెం నియోజకవర్గంలోని త్రిపురాంతకం మండలం సోమేపల్లి గ్రామంలో, 60కుటుంబాల వారు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు.
యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు గారి సమక్షంలో వారంతా పార్టీలో చేరారు.
ఏరిక్షన్ బాబు మాట్లాడుతూ వైసిపి పని అయిపోయిందని, ఆ పార్టీ దోపిడీ విధానాన్ని చూసి అనేకమంది పార్టీని వీడుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తోందని, పార్టీలో కొత్తగా చేరిన వారు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి గట్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో వల రాజు,పుల్లలచెరువు మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, దేవినేని చలమయ్య,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగరాజు, ఎస్సీ సెల్ త్రిపురాంతకం మండల అధ్యక్షులు వర్ధన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన అర్ధవీడు ఎస్సై నాగమల్లేశ్వర రావు



**అర్ధవీడు శుభ తెలంగాణ :**పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో ని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం డిఎస్పీ వీర రాఘవ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అర్ధవీడు మండల ఎస్సై నాగమల్లేశ్వర రావు బ్లడ్ డొనేట్ చేశారు.ఈ కార్యక్రమం లో పలువురు పోలీసులు కూడా హాజరై బ్లడ్ డొనేట్ చేయటం జరిగినది.

# వైఎస్ఆర్ విగ్రహ ధ్వంసంపై మంత్రి సురేష్ తీవ్ర ఆగ్రహం

- **ఇటువంటి పనులు చేతకాని పిరికిపందలు చేసే చర్య**
- **విగ్రహాలు ధ్వంసం చేయటం కాదు దమ్ముంటే రాజకీయంగా ఢీ కొట్టాలి**



**పులల్లచేరువు శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ముటుకులలో దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంఘటనకు కారకులైన వారు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. సమాచారం తెలిసిన వెంటనే సీఐ మారుతి కృష్ణ, ఎస్సై శ్రీహరితో మాట్లాడిన మంత్రి కారకులైన వారిని వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటువంటివి పిరికిపందలు చేసే పనులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ చాటుగా విగ్రహాలపై మీ ప్రతాపం చూపటం కాదని, దమ్ముంటే ఎదురుగా రండి తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు. ధ్వంసం చేసిన విగ్రహం స్థానంలో వెంటనే కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, చేతకాని దద్దమ్మల చర్యతో మలినమైన చోటే వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఆ మలినాన్ని కడుగుతామని మంత్రి సురేష్ తెలిపారు. దోషులు ఎవరైనా కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.

# బ్లడ్ డొనేట్ చేసిన ఎస్సై పులి.రాజేష్



**కంభం శుభ తెలంగాణ** ::పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో ని పోలీస్ స్టేషన్ ఆవరణలో మార్కాపురం డిఎస్పీ వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కంభం మండల ఎస్సై పులి.రాజేష్ బ్లడ్ డొనేట్ చేశారు.ఈ కార్యక్రమం లో పలువురు పోలీసులు కూడా హాజరై బ్లడ్ డొనేట్ చేయటం జరిగినది.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com